ఆంధ్రభూమి వివిధ వార్షికోత్సవ సంచిక

ఆదివారం 6-8-1967

ఆదర్శజీవులు

"అమ్మా!" నేమకాలేజీలో చదువుతున్నా!

అంటూ హడావిడిగా పుస్తకాలు తీసికొని నడవసాగింది రజిని. రజిని గుంటూరులోని రవీ ట్యుటోరియల్ కాలేజీలో పి.యు.సి. చదువుతోంది. లక్ష్మీకాంతంగారికి ఒక కొడుకు, ఒక కూతురు. వారిద్దరే అనని రెండు కళ్లు. కొడుకుపేరు కృష్ణ. బి. ఎ. చదువుతున్నాడు. వారిద్దర్నీ పెద పెద్ద చదువులు చదివించాలని ఆయన కోరిక. రజిని అందరికన్నా బాగా చదివి మంచి మార్కులు తెచ్చుకుంటోంది. చాలా తెలివైనపిల్ల. తన తండ్రిలకు గారాల కూతురు. చెల్లెలంటే అన్న కృష్ణకు ఎక్కువ అభిమానము. వీరిద్దర్నీ చూచి తల్లిదండ్రులు ఎంతగానో ఆనందిస్తుంటారు.

చక చకా ముందుకునడుస్తున్న రజినికి ఎదురుగా స్నేహితురాలు గీత కావటం కనిపించింది. గీత, రజినికి ప్రాణస్నేహితురాలు. ఆ ఇరువురు ఎంతో అన్యోన్యంగా ఉంటారు.

ఏమిటే రజిని. అలా హడావిడిగా వస్తున్నావు. నైనా వాళ్ళ కారతదేశం మీదికి దండెత్తివస్తున్నట్లు అంది గీత నవ్వుతూ.

అమ్మయ్య, బ్రతికాను టైమ్ అయిందేమోననుకున్నా నిన్ను చూడగానే ప్రాణంలేచివచ్చింది. అవును కానీ, ఆ ఎదురుగా వస్తున్నారు చూడు ఆ పోకిరిపెధవలు ఎలా పట్టి కిస్తున్నారో రోజూ అంతే. నన్ను చూడగానే పేర్లు పెట్టడం. అలావున్నావనీ, ఇలా నడుస్తున్నావనీ. ఎందుకులెమ్మని ఊరుకుంటున్నాను. ఎప్పుడొచ్చింది వీళ్ళకి నా చేతుల్లో. ఒస్తుంది ఆనమయం. కూడ, దగ్గర్లోనే వుంది. ఇలా ఇక్కడ ఈ లెక్చరర్లు పాఠాలుతీసి, ఆడపిల్లలకు పేర్లు పెట్టకపోతే పరైనా నినీమా డైరెక్టు చేస్తే ఎవరెవరు ఏయే పాత్రలకు నచ్చుతారో చెప్పవచ్చు.

పోనీలే! ఒకాడు ఒక్కడు. అదిగో ఆ ఒక్క ఎంతో వాళ్లు అంత.

"ఒరేయ్! చూడండిరా! ఆ హంస నడక!" అన్నాడు ఒకడు. "ఒరేయ్ హంసపెందుకురా అలా హింస పెడతారు?" అని ఇంకొకని సానుభూతి. "ఒరేయ్! కొట్టేనురోయ్, చూడు ఎలా చూస్తాందో. అనవసరంగా ఆడదాని చేతిలో తన్నులు తినకు" అని ఇంకొకడి వ్యంగ్యం.

సన్నగా, ఎర్రగా, పొడవుగా వున్న తను త్వరత్వరగా నడుస్తూ వస్తున్నాడు. అగ్యాంగ అంతా అతన్ని చుట్టుకొని "ఏరా బ్రదర్! ఎందుకు రాలేదురా? రెండు రోజులు"? అందరూ ప్రశ్నలవర్షం కురిపించారు. అతను కూడ ఆ గుంపులో వాడేనన్నుకున్నాము. కానీ అతను కాలేజీలో అందరితో సమానంగా ఉంటాడు. అతను కాలేజీ స్టూడెంట్స్ యూనియన్ ప్రసిడెంటు. అసలుపేరు అందరికీ సదభిప్రాయమే.

ఇక అమ్మాయి అటుమళ్ళింది. "గీతా! కాలేజీ వార్షికోత్సవానికి ఏమ నాన్నా నాటకం వేస్తున్నావా? అవును కానీ, గీతా మా అన్నయ్య రాసిన నాటకం రాశాడు. ఎంత బాగుందనుకున్నావ్. అబ్బ! వెయ్యాబిళ్లకాని మనకే కష్టుప్రైజు నీవు ఒప్పుకున్నావంటే ఇక అదృష్టమే. ఏమంటావు?" "నువ్వుచెప్పటంనేను కాదనటమా? ఎంతఅన్నవ్! !" అంది గీతనవ్వుతూ. "అదంతా సరేకానీ ఇంతకు పాత్రధారులు ఎవరెవరో చెప్పనేలేదు".

"సరే విను. ఒకతల్లి, ఒక తండ్రి ఒక కొడుకు, ఒక కూతురు, తర్వాతఇంకొక తల్లి, ఒక కొడుకు. అవును ఒక్కటే డౌటు. పిల్లతండ్రిగా ఎవరు వేస్తారా? అని. హీరోగా అయితే నువ్వు వెయ్యగలవు. అలాంటి వాటిల్లో నీకే పైచేయి అని నాకుతెలుసు" అంది రజిని. "దానికి యింత ఆలోచన ఎందుకే. మగాడిమీ లేదూ, అది బ్రహ్మాండముగా వెయ్యగలదు. నేను ఒప్పిస్తా" అని వాగ్దానం ఇచ్చింది.

"సరేకిహార్వల్సు. రేపటికుండనిగిగ్. ఓకే పద, వెళ్లుదనట్టుంది. పాయం కాలం ఒకసారి మాట్లాడుటికిరా మాట్లాడుకుందాం". "అలాగే" అంది గీత.

* * *

గీతా వాళ్లు చాలాఉన్నవాళ్లు. తల్లిదండ్రులకు ఒక్కతే కూతురు. రజినీ కూడా చాలేజీలో చేరినప్పుడు మొట్టమొదట పరిచయమైంది గీత. చాలా సున్నితమైన మనస్సుగల మంచివారికోసం తన ప్రాణాలనయినా యిస్తుంది. రజినికి ఒక బాధ ఉన్నాడు. కాని ఆమె ఎలా వుంటాడో తెలియదు. రజిని ఎలా వుంటుందో అతనికి తెలియదు. వీళ్ళు చిన్నతనంలో వీళ్ళకు వాళ్ళకు తగాదా వచ్చివిడిపోయారు. అంతే, మళ్లీ చూడలేదు. అప్పుడప్పుడు అమ్మ చెబుతూ ఉంటుంది. [illegible]

బాధ పడటమెందుకు. పదండి వెళ్దాము. మా చెల్లి చాలా వండింది పదమ్మ! నేనసలు వెళ్ళిపెమనుకోను" అంది రజిని. సరేలే సన్యాసిం పుచ్చుకొందువు కాని. అని నవ్వుకుంటూ ఇద్దరూ క్రిందికి దిగారు.

"చూడు చెల్లీ! రేపు మా ఫ్రెండ్ ఒకడు ఊరునుండి ఇక్కడికి వస్తున్నాడు. ఇక్కడ వాడికెవరూ బంధువులు లేరట. మనింట్లో ఉంటాడు మూడురోజులు. పదో ఆఫీసుపనిమీద వస్తున్నాడు. హోటల్‌లో ఉంటాడన్నాడు. కానీ వద్దని నేనే యింటికి రమ్మన్నాను."

పొందూరు మహేంద్రమణి

అన్నాడు కృష్ణ. ఇదంతా నీ ప్రతాపమన్నమాట. మహా ఘన కార్యము చేశావుకానీ, మానాటకం సంగతిచూడు మొదట. టైమ్ దగ్గరకొచ్చేసింది. ఏమంగతి రేపు ఆ అమ్మాయిని చూస్తే నేకాని చెప్పలేను అన్నాడు పెద్ద డైరెక్టర్ ఫోజుపెట్టి.

"చాలా గొప్పే లే" నవ్వుకుంటూ యిద్దరూ భోజనం ముగించారు. ఇలాటి మాటలు వినడం రోజూ వాళ్ల తల్లికి అలవాటే.

మర్నాడు ప్రొద్దున ఎనిమిదిగంటలకు గీత వచ్చింది. అప్పుడు కృష్ణ మేడ మీద కిటికీదగ్గర నుంచున్నాడు. పుస్తకాలు పట్టుకొని లోపలికివచ్చిన గీతను చూస్తూ అలాగే నిలబడి పోయాడు. రజిని చెప్పినదానికన్న వెయ్యిరెట్లు అధికంగా వుంది గీత. గీతను కూర్చోమనిచెప్పి వచ్చిన రజిని అన్నయ్య తదేకంగా చూస్తున్న పిస్తుపేటి టాయని వెనకనుండి వోయి మెల్లిగా ముందుకు చూసింది. చచ్చాం అనుకున్నదెవర్నో కాదు, గీతనే. అది అన్నయ్య ఇలా చూడటం చూసిందంటే చచ్చినా మళ్ళీ యీ ఇంట్లో అడుగుపెట్టదు. ఇంట్లో అడుగుపెట్టటమేమో కాని. ఇకముందు నాతో కూడా మాట్లాడదు. అని తనలో అనుకుంటూ మెల్లిగా "అన్నయ్యా! దేన్నో అంత తదేకంగా చూస్తున్నావు" అంది రజిని. ఆ మాటకు ఉలిక్కిపడి వెనుదిరిగిచూసిన కృష్ణ చెల్లెల్ని చూసి మరీ కంగారు పడిపోయాడు. "ఆఁ! ఆఁ! ఏమీలేదు చెల్లీ!" అన్నాడు.

"నాకు తెలుసన్నయ్యా! నాకు తెలుసు. నువ్వు అంతగా చూస్తున్నది గీతనేకదూ? నువ్వేకాదు బజార్నపోయే వారంతా అలాగే చూస్తుంటారుదాన్ని" చెల్లి! అన్నాడు. ఫర్వాలేదుఅన్నయ్యా పరిచయం చేస్తాలా అంటూ కృష్ణను లాక్కెళ్లింది రజిని.

క్రొత్తవారిని చూస్తూ నేతడబడుతూ లేచింది గీత. గీతా! ఇతను మా అన్న. పేరు కృష్ణ. బి.ఎ. పైనలియర్ చదువుతున్నాడు.

నమస్తే! అంటూ చేతులుజోడించింది చిరునవ్వు నవ్వుతూ నమస్తే! కూర్చోండి అంటూ కుర్చీ చూపించాడు కృష్ణ. మీ గురించి మా చెల్లి అప్పుడప్పుడు చెప్తూ వుంటుంది. మీరు మగవారివేషం చాలా బాగా వేస్తారనీ, సంగీతం బాగా పాడ్తారనీ, మీ సంగతి రోజూ చెప్పి నన్ను చంపేస్తోందని కోండి అన్నాడు నవ్వుతూ. ఏదో లెండి మీ చెల్లెలు చెప్పి

(మిగతా 4వ పేజీలో)

1967-68 వార్షిక ప్రణాళికలో ఆంధ్రులకు అన్యాయం

ఆంధ్రప్రదేశ్ 1967-68 బడ్జెటు 27-7-1967తో పూర్తిఅయింది. అభివృద్ధి కార్యక్రమాలకు అనుదిన కార్యక్రమాలకు అనుదిన వ్యయానికి ఆంధ్రప్రదేశ్ ఆర్థికవ్యవస్థ అనువిస్తూగా వుంది. అందుకని అన్ని శాఖల్లో వ్యయములో తగ్గింపులు— ఉద్యోగస్తుల్లో తగ్గింపులు - దురాచారాలలో మార్పు కాదుసుమా - చేస్తున్నామని ఆంధ్ర ప్రభుత్వం తెల్పి చెప్పింది.

అందుకు నాల్గవ పంచవర్ష ప్రణాళిక సాంవత్సరిక ప్లానులో 74 కోట్లకు అంచనాలు వేశాం అని, అది కేంద్రం అంగీకారం పొందాక అదే నికరంగా తేల్చిన ప్లాను అని ఆంధ్ర ప్లానింగు మంత్రి తెల్పిచెప్పారు. 26-7-67అంటే ఒకరోజు ముందు కేంద్ర ప్రభుత్వం 1967-68సంవత్సరపు వార్షిక ప్లానును ప్రకటించింది. రెంటికి పొంతన కుదరడంలేదు. అంటే ఈ పైచెప్పిన ప్లాను కూడా అమలుజరిగే ఆశలేదని తేలిపోతున్నది అంతేకాదు ఈ వేసిన కేంద్ర వార్షిక ప్లాను కూడా ఇంకా 50 కోట్ల లోటుపుందని అది పూడకపోతే ఇంకా తగ్గే ప్రమాదం వుంగని కూడా కేంద్ర ప్లానింగు మంత్రి పెచ్చరికచేశారు.

మన ప్రభుత్వం వేసిన అంచనాలు- కేంద్ర ప్రభుత్వం వేసిన అంచనాలు యీ క్రింది విధంగా ఉన్నాయి. నాల్గవ ప్లానులో 522 కోట్ల రూపాయల అంచనా ప్లాను ఆంధ్రప్రదేశ్‌కు వేయబడిందన్నారు. మొదటి సంవత్సరము (1966-67) 94 కోట్లు ప్లానులో ఖర్చు అయిందన్నారు. ఇక 1967-68 లో 75 కోట్ల వరకు వేశారు. అదే మా నికరం కేటాయింపు అన్నారు.

కేంద్రం ప్రకటించిన 1967-68 వార్షిక ప్లానులో 74 కోట్లకు బదులు 69 కోట్లు మాత్రమే కేటాయించారు. మన ప్రభుత్వం మార్చి (1967) లో నాల్గు నెలల బడ్జెటు శాఖ్యాలిక కేటాయింపులో 70 కోట్లుఅని ప్రకటించారు. అయితే దానిని పెంచి జూన్ నెలలో యీ 74 కోట్లకు పెంచారు. ఈ రెండు ఎకరాలు పీటితోబాటు 1967-68 వార్షిక ప్లానులో కేంద్రం చేసిన కేటాయింపులు పోల్చుకొని చూచుకుందాం. అని యివి.

1967-68 ప్రణాళిక

(లక్షల రూపాయలలో)

పద్దు	శాఖ్యాలిక బడ్జెటు	నికర బడ్జెటు	కేంద్ర ప్లాను
1. వ్యవసాయం	1099	1331	1330
2. సహకారం	233	223	223
3. నీటిపారుదల విద్యుచ్ఛక్తి	4546	4765	4114
4. పరిశ్రమలు-గనులు	218	222	207
5. రవాణా-రహదార్లు	229	223	207
6. సాంఘిక సేవలు	694	827	813
7. అదీ-ఇదీ	7	7	8
మొత్తం లక్షల రూ. లలో	7026	7598	6902

అంటే మన ప్రభుత్వం వేసిన అంచనాలలో వ్యవసాయ కార్యక్రమాలలో వాగు పెంచారు. సహకారం, సాముదాయకాభివృద్ధి (సి. డి.) ని అట్లే ఉంచారు. నీటి పారుదల విద్యుచ్ఛక్తి పద్దులలో 47 కోట్లను 41 కోట్లు చేవేశారు. పరిశ్రమలలో 15 లక్షలు రవాణాలలో 16 లక్షలు, సాంఘిక సేవలో 8 లక్షలు తగ్గించారు. తగ్గించడంకన్నా పద్దుల తగ్గింపు గమనించ వలసివుంది. చిన్నవాటిని వదిలి వేశారు. ముఖ్యంగా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి శాఖలలో తగ్గింపు చేశారు.

ఇదే విధానం భారతదేశంలో అన్ని రాష్ట్రాలలోను అవలంబించిఉంటేదేశాని కంతటికి సంబంధించినది కావున ఏమి చేయగలమని వదలివేసి ఉండేవారమే. కాని అట్లా జరగలేదు. మైనరు ఇరిగేషను క్రింద యిచ్చిన 556 లక్షలు వ్యవసాయ పద్దుక్రింద అన్నిరాష్ట్రాలకు వలె మనకు కట్టవేశారు. పెద్ద చిన్న ప్రాజెక్టులు నీటిపారుదల స్కీములు. దానికి 66-67 లో 21 కోట్ల అంచనావేస్తే 22 కోట్ల వ్యయం అయిందని ఆంధ్ర ప్రభుత్వం అంకెలు చెబుతున్నవి. 1967-68 కి 17 మాత్రమే కేటాయించింది. ఒక్క నాగార్జునసాగర్ కు 20 కోట్లు కావాలికదా. అది చిన్నచూపు కాదా.

ఇక విద్యుచ్ఛక్తిలో 1966-67 లో 29 కోట్లు వ్యయం చేస్తే 1967-68 కి 29 కోట్లు మాత్రమే యిచ్చారు. విద్యుచ్ఛక్తిలో ఇతర రాష్ట్రాలకు యిచ్చిన నాదాను మన కేటాయింపునకు ఉన్న తేడాలు యీక్రింది అంకెలు గమనిస్తే బోధపడుతవి.

విద్యుచ్ఛక్తి కేటాయింపులు

(కోట్ల రూపాయలలో

రాష్ట్రం	1966-67	1967-68 (ఉత్పత్తికి)	గ్రామీణ విద్యుదీకరణకు
ఆంధ్రప్రదేశ్	39.37	33.34	3.00
అస్సాం	5.84	7.00	0.60
బీహార్	25.91	28.31	6.50
గుజరాత్	10.65	14.87	3.50
కాశ్మీర్	4.60	4.55	0.45
కేరళ	15.80	12.25	0.45
మధ్యప్రదేశ్	19.18	17.50	2.17
మద్రాసు	26.74	29.10	9.00
మహారాష్ట్రం	32.52	55.58	7.00
మైసూరు	11.02	18.05	0.36
ఒరిస్సా	15.11	9.77	5.50
పంజాబు	9.16	18.70, 9 95	1.50 1.50
హరియానా			
రాజస్థాన్	13.33	14.04	1.75
ఉత్తరప్రదేశ్	57.67	57.50	
పశ్చిమబెంగాల్	9.50	10.00	
నాగాలాండ్	0.37		
మొత్తం	296.72	339.06	41.78

ఇందులో మద్రాసు, మహారాష్ట్ర, మైసూరు, ఉత్తరప్రదేశ్‌లో ఇప్పటికే విద్యుచ్ఛక్తి. అభివృద్ధికరంగా ఉంది. అందుకు సంతోషించవలసిందే. వారికి ఇంకా అభివృద్ధికి అదనంగా నిధులు కల్పించారు మంచిదే. మైసూరు, మహారాష్ట్ర ప్రభుత్వాలు విద్యుచ్ఛక్తిలో ఇంత అగ్రగ్రామిగావుండి దానిలాభాలు గ్రహించగలిగినవారు పొరుగురాష్ట్రం అయిన ఆంధ్రప్రదేశ్ ధాన్యంపండించుటకు నాగార్జునసాగర్ ధాన్యం పరిశ్రమల ఉత్పత్తికి విద్యుచ్ఛక్తి. ఉత్పాదన చేయుటకు క్రొత్తగా లంప్రాజెక్టుఅదిగాగల ప్రాజెక్టులు కట్టుకుంటుంటే ఎందుకు అడ్డంగులుపన్నారో అర్థంకావడంలేదు. అంతకన్నా అర్థంకానిది కేంద్రం యీ అడ్డంకులు నివారించలేకపోగా వారికి లొంగిపోతున్నారనే భావనకలిగించడం బాధాకరంగావుంది. వరితోబాటు ఇతర ప్రాంతాల విద్యుదీకరణకు కూడా అవకాశం కలిగించడం కేంద్రంబాధ్యత. న్యాయంఅనిఅడుగుతున్నాం. తూర్పుప్రాంతాల విస్తరణకు, గ్రామీణ విస్తరణకు కూడా మొత్తాలు అధికంగా కేటాయించారు. ఆయా ప్రాంతాలల్లో విద్యుదుత్పత్తి 1966-67 వరకు జరిగింది. ఎన్నిగ్రామాలకు విస్తరించి. ఎన్నివంపు సెట్టు పెట్టుచున్నది యీక్రింద అంకెలు విశదీకరించగలవు. గమనించండి.

(మిగతా 5వ పేజీలో)

అమెరికాలో యూనివర్సిటీ విద్యావిధానం సవరణ

సారస్వతకళలు సాంఘిక శాస్త్రాలకు సంబంధించిన గ్రాడ్యుయేటు కోర్సులను సంస్కరించటానికి శాశ్వతమైన బోధనా పద్ధతులను మెరుగుపరచడానికి ఈసంవత్సరం పది ప్రముఖ అమెరికన్ విశ్వవిద్యాలయాలలో ఒక పెద్దప్రయోగాత్మక కార్యక్రమాన్ని ప్రారంభిస్తారు.

సారస్వతకళలు, సాంఘిక శాస్త్రాలలో డాక్టరేటు కోసం చదివేవారికి సహాయపడడం ఈకార్యక్రమ లక్ష్యం. ఈకోర్సు పదున్నర ఏళ్ళు చదివేబదులు దీన్ని (పి. హెచ్. డి.) నాల్గేళ్ళకు తగ్గిస్తారు. ఈనాల్గేళ్లుచదవటానికి విద్యార్థులకు ఆర్థిక సహాయం కూడా చేస్తారు. ఈ కార్యక్రమానికి 20 కోట్ల 15లక్షల డాలర్లదాకా అవుతుంది.

ఇట్లా ఆర్థిక సహాయం చేయటంవల్ల పి.హెచ్.డి.విద్యార్థులు తమ చదువుల కోసం ఇతర ఉద్యోగాలు చేయనవసరం లేదు. ఇట్లా ఉద్యోగాలుచేసే కాలాన్ని కూడా చదువుకోటానికే వినియోగించినట్లయితే ఈకోర్సులో పదున్నర సంవత్సరాలు కూర్చోవలసిన పనిలేదు. ప్రస్తుతం హార్వర్డానిటీసి, సాంఘిక శాస్త్రాలు చదివేవిద్యార్థులలో దాదాపు నగంమంది డబ్బుకొరత కారణంగా పి.హెచ్.డి. పూర్తిచేయకుండా మధ్యలోనే చదువులు ఆపివేస్తున్నారు.

ఈ కార్యక్రమం వచ్చే పదేళ్ళలో సుమారు 10,500 మంది పి.హెచ్.డి. విద్యార్థులకు లభిస్తుంది. ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నపదిఅమెరికన్ యూనివర్సిటీలలో అమెరికాలోయారయ్యే మొత్తంసారస్వతకళల సాంఘిక శాస్త్ర డాక్టరేట్లలో మూడోవంతు నుంది తయారౌతున్నారు.

ఈయూనివర్సిటీల పేర్లివి: కాలిఫోర్నియా యూనివర్సిటీ (బెర్కిలీ) షికాగో యూనివర్సిటీ, కార్నెల్ యూనివర్సిటీ, హార్వర్డు యూనివర్సిటీ, మిషిగన్ యూనివర్సిటీ, పెన్సిల్వేనియా యూనివర్సిటీ, ప్రిన్స్‌టన్ యూనివర్సిటీ, స్టాన్‌ఫర్డ్ యూనివర్సిటీ, విస్కాన్సిన్ యూనివర్సిటీ, యేల్ యూనివర్సిటీ.

[illegible] పెద్దవితరణసంస్థ 15 లక్షలడాలర్ తమపథకానికి 4కోట్లు ప్రభుత్వమూ ఇస్తున్నది. ఫెడరల్ కలిసి మిగతా [illegible] యూనివర్సిటీలు [illegible] నాయి.

వచ్చే ఆరేళ్ళలో ఇతర [illegible] కూడా ఇలాంటి [illegible] ప్రవేశపెట్టడానికి [illegible] ఖర్చుకాగల ఒక పథకం [illegible] అధ్యక్షులు [illegible] ప్రెసిడెంట్ జాన్సన్‌కి మాజీ సలహాదారుగా [illegible] బండీ "ఒకజాతీయ సమస్యనుపరిష్కరించటానికితలపెట్టిన శక్తిమంతమైన కార్యక్రమం" అని ఈ తొలికార్యక్రమాన్ని పక్కనుంచారు.

గాటన్‌ఫర్డ్ కార్నెల్ యూనివర్సిటీలు ఇంతకుపూర్వమే వాటి గ్రాడ్యుయేటు పాఠశాలల సంస్కరణకుకార్యక్రమాలు ప్రారంభించాయి. అయితే ఈరెండు విశ్వవిద్యాలయాలకుఇందుకు కావలసిన నిధులుదొరకలేదు. అందువల్ల కొద్దిమంది విద్యార్థులు మాత్రమే దీని వల్ల లాభించారు.

ఈగొప్ప పథకం విజయవంతమైనట్లయితే దేశవ్యాప్తంగా గ్రాడ్యుయేటు పాఠశాలలసంస్కరణకుదోహదమిస్తుంది తత్ఫలితంగా హెచ్చుమందివిద్యార్థులు స్వల్ప వ్యవధిలోనే డాక్టరేట్లు పొందటానికి అవకాశమేర్పడుతుంది.

"ఇట్టి సంస్కరణలకు ఇది సరైన సమయం. విద్యార్థులనుఇతోధికంగాఆక

(మిగతా 4వ పేజీలో)



రోజంతా హాయిగా, తాజాగా ఉండుటకు...

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను కుటుంబములో పిన్నా పెద్దా అందరూ రాసుకోవచ్చును. హాయినిచ్చే, నేదదేర్చే యీ పౌడరు మెత్తగా ఉంటుంది. ఉపశమనము కలిగిస్తుంది. చెమటను త్వరగా పీలుస్తుంది. ఇది మండే ఎండలలో, ఉక్కబోసే వాతావరణములో వాడుటకు దివ్యముగా ఉంటుంది. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్‌ను వాడి తేలికైన పరిమళముతో రోజంతా తాజాగా ఉండండి!

అందరికీ అందుబాటైన, తేలిక పరిమళముగల నర్గాయైన టాల్కం పౌడరు

పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమళమైన ద్రవ్యములతో యు.ఎస్.ఎ.లో స్థాపించబడినది)

ఆదర్శ జీవులు

(3వ పేజీ తరువాయి)

నంత గొప్పేమీ నా దగ్గరలేదు. అది ఎప్పుడూ అంతే. అంది నవ్వుతూ గీత. ఆ! మీరలా అనకండి. మీరాజనిఎప్పుడూ ఆపద్దం చెప్పరు. ఉన్నది ఉన్నట్టు చెప్తుంది అన్నాడు. మీచెల్లెల్ని వెనకేసు కొస్తున్నారు. అదేమీలేదు. నిజమే చెప్తున్నాను. అని అన్నాడు కృష్ణ.

అంతలో రజిని ఇద్దరికీ కాఫీ టిఫిన్ తెచ్చి పెట్టింది. తీసుకోండి కాఫీ! అన్నయ్యా నువ్వు కూడా. ఊఁ! కానివ్వండి.

కాకు మర్యాద ఎందుకు ముందు నీ ఫ్రెండుకు మర్యాదచెయ్యి. గీతా! తీసుకో. అంది ప్లేటు గీతముందు పెడుతూ.

రజినీ! నేనిప్పుడే తిని బయలుదేరా. అదంతా తినటమే. కాబోయే! రేపే పెళ్ళిలలో జాయిన్ కావాలి. అంది నవ్వులూ. పరవాలేదు లేవే. అప్పుడప్పుడూ మా అన్నయ్యా నేను వస్తూ వుంటాములే చూచిపోవటానికి అంది రజిని.

అయితే అప్పుడప్పుడూ అన్నమాట. లేకపోతే రోజూఅనుకున్నావా? ముగ్గురు టిఫిన్ చేసి నవ్వుకుంటూ లేచారు. వదవే సైమయింది, ఉండు యిప్పుడే పుస్తకాలు తీసుకునివస్తా అంటూ రజిని మేడమీదికెళ్ళి పుస్తకాలు తీసుకొని బయలుదేరింది.

అన్నయ్యా! నేను వెళ్ళొస్తాఅంది రజిని నేను వెళ్ళొస్తానండీ. దమస్తే అంది గీత. మంచిది. జాగ్రత్తగా వెళ్ళిరండి అన్నాడు. కృష్ణఎవరూ నేనా, గీతా? అంది కొంచెంగా రజిని.

* * *

ఆరోజు కాలేజి వార్షికోత్సవం. యూనియన్ ప్రసిడెంట్ ప్రవీన్ ఏర్పాట్లన్నీ దగ్గరవుండి చేయించాడు. కాలేజి అంతా కిటకిటలాడుతోంది. రంగు రంగుల చీరలతో, రంగు రంగుల లంగా వోణీలతో అమ్మాయిలు ఇటూ, అటూ, హడావిడిగా పరుగెత్తుతూ వుంటే, అబ్బాయి. అమ్మాయిల నవ్వుతో చూడ ముచ్చటగా ఉంది గీత. రజిని, వాళ్ళయింట్లో అందర్నీ రమ్మని చెప్పింది. ఆ అమ్మాయిమాట తీసివెయ్యలేక అంతా బయలుదేరారు.

నాటకం మొదలయింది. రజిని, గీత అందులో జీవమైఉన్నారు అబ్బ గీత యింత బాగా నటిస్తుందనుకోలేదు. పూర్తిగా మగవాడిలాగానే ఉంది. ఆడది అంటే ఎవ్వరూ నమ్మరు కూడ. మన యింటికి వచ్చినగీతేనా? అనిగోడమయింది. పదేట్లావున్నా, ఆఅమ్మాయినీ మెచ్చుకోవలసిందే. ఇంత బాగా వేస్తుందనుకోలేదు. నాటకం ముగిసింది. హాలంతా తప్పట్లతో మార్మోగి పోయింది. ఇంకా పదో నాటకాలు మొదలు కెట్టారు. గీతకు ఫ్లస్టుపైన్ అరజినీకి సెకండ్ పైన్ బహుమతి వచ్చింది. ఇదంతటకు వచ్చిన తర్వాత మీరింత బాగా వస్తారనుకోలేదు అన్నాడు కృష్ణ.

థాంక్స్ అంది చిన్నగా నవ్వుతూ. అప్పటి నుండీ గీతా, కృష్ణల స్నేహం పెరిగిపోయింది. పరీక్షలుదగ్గరకురావడం వల్ల గీత, రజినీవాళ్ళ యింటికి రావటం కొద్దిగా తగ్గించింది. పరీక్షలకు యిద్దరూ కలసి బాగాచదవటం మొదలు పెట్టారు. అర్థం కానివి అన్నవడిగి చెప్పించుకుంటున్నారు.

* * *

పరీక్షలు వక్రమంగాజరిగిపోయాయి. ఇద్దరు బాగానే రాశారు. ఆ సాయంకాలం రజిని యింటికి గీత వచ్చింది. గీత పరీక్షలు ఎలా రాశావు అంది రజిని. బాగానే రాశాను, తప్పకుండ క్లాసు వాళ్ళలోనుకుంటున్నా. అదంతామీఅన్నగారి చలవ అంది గీత.

చేజాంతం కట్టిపెట్టి నాతోరా, అలా జపానుకు వెళ్ళివద్దాం అంది రజని. ఏమిటీ కథ? అన్నది గీత.

అరే నీకు చెప్పనేలేదు కదూ. రేపు మా అన్నయ్య పుట్టినరోజు. మరినాకు చెప్పలేదే ? అంది గీత వంకరచూపు చూస్తూ.

ఇప్పుడు చెప్పాగా. ఇప్పుడే బట్టలు మార్చుకొని వస్తాపుండు. అంత హాకా యీ పత్రికచూస్తూ వుండు. అని లోపలికి వెళ్ళింది రజని. ఇంతలో టకటుమని బూట్లు చప్పుడు వినిపించింది. పత్రిక చదువుతున్న గీత తలపైకెత్తి చూసింది. ఎదురుగా కృష్ణ నిలబడి తన వంక తదేకంగా చూస్తున్నాడు. కంగారుగా లేచి నిలబడింది గీత.

ఎప్పుడు వచ్చారు? అన్నాడు కృష్ణ. గీత మాట్లాడలేదు. మాట్లాడకూడదనుకున్నావా? అన్నాడు మళ్ళీ. మీరు మీ పుట్టినరోజని చెప్పకూడ దనుకున్నారా? అంది గీత తల పైకెత్తి.

ఓఁ! దానికా యీకోపం. నాకసలు పుట్టినరోజు చేసుకోవాలంటే యిష్టముండదు. అంతా మాచెల్లి హడావిడికాని.

అన్నయ్యా ! నువ్వుకూడా పచ్చేశావా! నేను, గీత బజారుకు బట్టలు కొనటానికి వెళ్తున్నాము. నువ్వుకూడ బట్టలు మార్చుకుని రా అంది అన్నతో రజిని.

ఇదంతా ఎందుకు చెల్లీ ?

అదంతా నాకు తెలియదు. నేనుచెప్పినట్లు చెయ్యి. గీతా బయలుదేరు. ముగ్గురూ కలిసి బట్టల దుకాణానికి వెళ్ళారు. అన్నయ్యా! నీకు యేబట్టలు కావాలో చూడు. నువ్వే చూడు. ఎలాంటివి సెలక్టు చెయ్యాలో నాకు తెలియదు. మీ ఆడవారిదే అందులో పైచేయి అన్నాడు గీతను చూస్తూ. ముగ్గురూ ఎవరికి నచ్చిన బట్టలు వారు తీసుకొని బయటికి వచ్చారు.

అయితే మాకు రేపు డిన్నరిస్తారన్న మాట, అని నవ్వుతూ అడిగింది గీత. ఎవరికిచ్చినా, యివ్వకపోయినా నీకు మాత్రం యిస్తాడు మా అన్నయ్య డిన్నర్ అంది కొంచెంగా రజిని.

ఎందుకో? ప్రశ్నించింది గీత. ఎందుకో ఏమిటి? నాకు కాబోయే వదినవి, అంది అన్నవంకచూస్తూ రజిని. ఏయ్ ఒదినా? మా అన్నయ్య నాదగ్గర ఏ మాట దాచడు తెలిసిందా? జాగ్రత్త, రహస్యాలు చెప్పకు, అంది ఎగతాళిగా రజిని.

పరేలే. నీసంగతి చూడలేకపోతానా అన్నట్టు చూచింది గీత. కృష్ణ లేకపోతే ఏంచేసేదో యీ రజినీ.

కృష్ణవాళ్ళ యిల్లు దగ్గర కొచ్చేసింది. ఇక వెళ్ళవస్తానని రజినీతో చెప్పింది గీత. అన్నయ్యా! గీతను వాళ్ళ యింటి దాకా విడిచి పెట్టిరా జాగ్రత్తగా అంది రజనీ. ఒద్దు రజినీ ఒద్దు, నేను వెళ్ళగలను అంది తడబడుతూ గీత.

ఫర్వాలేదు లెండి. అందాకాపంపించి వస్తా అంటూ గీతపెంట బయలు దేరాడు కృష్ణ.

* * *

తన అన్నయ్యకూ గీతకూ ఎలాగైనా వివాహం అయ్యేటట్లు చూడాలని నిశ్చయించుకున్నది రజిని. ఆరాత్రి అందరూ భోజనానికి కూర్చున్న సమయంలో తన తండ్రితో యీ సంగతి చెప్పింది.

నాన్నా! అన్నయ్యకు వివాహం చేసెయ్యకూడదు అనిఅంది. ఈమాటవినగానే భోజనంచేసేవాడల్లా ఒక్కసారిగా తలపైకెత్తి చూశాడు. చెల్లెలుముఖంలోకి కృష్ణ. ఏమీ భయం లేదన్నట్లు చూచింది మళ్ళీ.

ఏమ్మా, అన్నయ్య పెండ్లి తొందరగ చూడాలని వుందా, నవ్వుతూ కూతురు వంక చూశారు లక్ష్మీకాంతంగారు. ఈ సంభాషణ వింటూ తొందర తొందరగా నెయ్యికడుక్కొని లేచిపోయాడు. కృష్ణ తల్లి ఎంత చెప్పినా వినకుండ. ఏమిటో నండి వాడసలు అన్నం తినటం మానేశాడు. చూడండి ఎలా అయిపోయాడో పిచ్చివాడిలా, అంది తల్లి విచారంగా. అవును వాడికివివాహంచేస్తే ఒక యింటి వాడవుతాడు. కాస్త ఆప్రయత్నంకూడ చేస్తూ ఉండండి.

పెళ్ళంటే మాటలా? చేసెయ్యమనంగానే అయిపోయిందా? దానికి కూడా ఎంతో తతంగం వుంది. తగిన సంబంధం చూడాలి, అది వాడికి నచ్చాలి.

నాన్నా! నేనొకటి చెప్పనా? అంటూ మంటల సందర్భంలో అందుకుంది రజిని. నాన్నా ! నాస్నేహితురాలు లేదూ మొన్న నాటకంలోవేషం వేసిందిచూడు ఆ అమ్మాయిని.

ఆఁ! ఆ అమ్మాయిని అంటూఆశ్చర్యపోయాడు తండ్రి లక్ష్మీకాంతంగారు.

ఆ అమ్మాయిని అన్నయ్య ప్రేమించాడు నాన్నా! పెళ్ళిచేసెయ్యకూడదా అయినా ఆ అమ్మాయికి ఏం తక్కువని. బాగాచదువుకున్నది. అందమైనది. తెలివి గలది. ఈడూజోడూ బాగా కుదురుతుంది. అని బెదురుతూ చెప్పిందితండ్రితో రజిని.

ఆఁ! నీతో అటా అని చెప్పాడా? నేనే తెలుసుకున్నా నాన్నా! ఏడి? వాడినిఒక సారి యిలా పిలు. నాతోయింతమట్టుకు రిస్కులేదా. వాడి తరపున నువ్వువకాల్తా పుచ్చుకొన్నావా? అన్నాడునవ్వుతూ. నేనన్న మాటలకు యిల్లు యెగిరిపోయేటట్లు అరుస్తారనుకున్న నాన్న నవ్వడంచూచి సంతోషంతో మేడమీదికి పరుగెత్తింది రజిని.

శాంతా! చూశావూ నీకొడుకు చేసిన ఘనకార్యం. చాల్లెండి వాళ్ళకుమాత్రం తెలీదు. ఇంకా చిన్నపిల్లలా. వాడొస్తే కసురుకోకండి అంది శాంతమ్మ. నాకు మాత్రం తెలియదా ఏమిటి? అన్నాడు లక్ష్మీకాంతంగారు.

అన్నయ్యా! నిన్ను నాన్న పిలుస్తున్నారు. గీతసంగతి చెప్పావా? అన్నాడు ఆందోళనగా. నీకేమీ భయం లేదన్నయ్యా! చెప్పినా నాన్నగారు కోపంరాదు. మెల్లిగా చెప్పియ్యి. నీకేమీ భయంలేదు నే నున్నానుగా పద. నాకు భయంగా వుంది చెల్లి! ఎలాగో యీ కష్టాన్ని గట్టెక్కించావంటే .

ఆఁ! ఎక్కిస్తే, అంది రజిని, నీకు ఏది కావాలంటే అదిస్తా పరే. ఇద్దరు కాని పద. ఇద్దరూ మెట్లుదిగి తండ్రి దగ్గరకు వచ్చారు.

రజినీ! నువ్వు నీగదికి వెళ్ళమ్మా అన్నాడు లక్ష్మీకాంతంగారు ఈమాట వినగానే కృష్ణ నీళ్లు కారి పోయాడు. రజినీకూడా లేదు దగ్గర ఉంటే కాస్త అండగా వుంటుందను కున్నాడు.

ఏరా? నువ్వు ఆ అమ్మాయిని చేసుకుంటా నన్నావటగా అన్నాడు గంభీరంగా లక్ష్మీకాంతంగారు.

అవునన్నట్టుగా తలూపాడు కృష్ణ.

వాళ్ళ నాన్నగారి పేరేమిటి?

కోటేశ్వరరావుగారు వకీలు.

సరే నువ్వు వెళ్లు.

బ్రతికా నన్నట్టు బయట పడ్డాడు. ఏరా! అన్నయ్యా! ఏమన్నారునాన్న. అంది రజిని ఆదుర్దాగా.

అడగినవన్నీ చెప్పాను. అక్కడు న్నంతసేపు ముళ్ళమీద కూర్చునట్లుంది. నువ్వూ యీరోజే చెప్పాలా యీసంగతి. కొంచెం చెల్లిమీద చిరుకోపం తెచ్చుకున్నాడు.

అది హాయిష్టం. తర్వాత చూస్తా యీకోపం కాసేపేలే. ఇంకా ముందుంది అసలు విషయం. మరినేను చేసిన సహాయం. అంది నవ్వుతూ రజిని. తర్వాతేమోకాని, యిప్పుడు మాత్రం నన్ను చంపేస్తున్నావు.

సరే కాని, యిప్పటికే చాలాప్రొద్దుపోయింది. వెళ్ళి నీ పక్కమీదపడుకో. ఈ రాత్రికి నీ ప్రియురాలు కలలోకి వస్తుందిలే. తలుచుకొంటూ పడుకో అంటూ లైటు తీసేసి తన గదిలోకి వెళ్ళింది రజిని.

* * *

ఆ సాయంకాలం రజిని కాలేజినుండి యింటికి రాగానే వాళ్ళ నాన్నగారు కనిపించేసరికి ఆశ్చర్యపోయింది. ఎప్పుడు చూద్దామన్నా కనిపించని నాన్న యివ్వాళ యింట్లో వుండటానికి కారణమేమిటా అని ఆలోచిస్తూ, మెట్లెక్కుతూ నాన్నగారి పిలుపు విని క్రిందికి వచ్చింది. అప్పటికి అన్నయ్య యింకా రాలేదు. "పిలి బా రా! నా నాన్న" అంటూ తండ్రి వద్దకు వెళ్ళింది.

రజినీ. గీతా వాళ్ళ నాన్నగారెప్పుడొస్తారు. అన్నాడు పరం ధామయ్యగారు.

ఏడు గంటలకు వస్తారు. అంది ఆశ్చర్యంగా.

వాళ్ళ యింటికి వెళదాం. ఈరోజు. అలాగే నాన్నా. అంటూ మేడమీది కెళ్ళింది. ఒకఅరగంట తర్వాత అన్నయ్య వచ్చాడు. అన్నతో, రజిని జరగబోయే సంగతి చెప్పింది.

అయితే నాన్న పెంట పెళతావా?

"ఉమ్మన్నారు."

జాగ్రత్త. అంతానిని నాకు చెప్పాలి అన్నాడు కృష్ణ నవ్వుతూ.

"మరి నా కమిస్తావు చెప్పితే."

చెప్పాసుగా నీకు ఏమి కావాలంటే అదని. ఒక పొట్టి బాపగార్ని తీసుకు రానా, అన్నాడు చిలిపిగా.

పొట్టి బాపేమి వద్దు. కాని ఒకపొట్టి వదినను తీసుకొనిరా అంది కొంటెగా.

తండ్రి పిలుపువిని తండ్రి వద్దకు వచ్చింది. ఇద్దరూ గీత యింటికి బయలు దేరారు

* * *

గీతా!

చెల్లకు నీరు పోస్తున్న గీత వెనక్కి చూచింది. ఎదురుగా రజినీ, అమెతండ్రి రండి రండి అక్కడే నుంచున్నారేం. అంటూ హడావిడిగా ముందునకు దారి తీసింది వాళ్ళ నిద్దరిని హాల్లో కూర్చోబెట్టింది.

గీతా! మీ నాన్నగారు వచ్చారా? ప్రశ్నించింది రజిని వచ్చారు. స్నానం చేస్తున్నారు. ఉండు పిలుస్తా అంది గీత తోందరేమీ లేదులే అంటూ వారించారు లక్ష్మీకాంతంగారు.

గీత లోపలకు పోయి, కాఫీ, టిఫిన్ తెచ్చింది. ఇప్పుడివన్నీ ఎందుకమ్మా ఫర్వాలేదు. తీసుకోండి. ఇంతలో నాన్నగారు వస్తారు.

ఇంతలో గీత తండ్రి అప్పుడే స్నానం చేసి వచ్చారు. హాల్లోకూర్చున్న వారిని చూచి, ఎవరూ? శాంతమా?

తలెత్తిన లక్ష్మీకాంతంగారికి ఎదురుగా చిన్ననాటి స్నేహితుడు కోటేశ్వరరావు కనిపించాడు.

ఒరేయ్! కోటీ నువ్వేట్రా. ఎన్నాళ్ళకు కలుసుకున్నా మురా, అంటూ ఇద్దరూ ఆలింగనం చేసుకున్నారు. ఒరేయ్! ఎన్నాళ్ళకురా మనిద్దరి కలయిక. అంటూ ఆనందించారు. ఇదంతా చూచి ఏమీ తెలియక ఒకరి మొఖమొకరు చూచుకున్నారు గీత, రజినీలు. ఇది గమనించిన లక్ష్మీకాంతంగారు, అమ్మా! ఈయనెవరో తెలుసా నాచిన్ననాటి స్నేహితుడు చిన్నప్పుడు మేమిద్దరం హెచ్. ఎస్. సి. వరకూ చదువుకున్నాము. తర్వాత వాళ్ళ నాన్నగారికి ట్రాన్స్‌ఫర్ అయింది. అని ముగించారు.

ఒరేయ్ అయితే నువ్వున్నది ఇప్పుడు యిక్కడే నన్నమాట. అయితే ఎంత మంది పిల్లలూ ఏమిటీ కథ.

ఒక మగ పిల్లవాడు. ఒక ఆడపిల్ల. ఇవ్వాళే నిన్ను చూచినందుకు ఎంతో సంతోషంగా వుంది నాకు అని ఒకళ్ళ సంగతులు ఒకళ్లుచెప్పుకోవటం మొదలు పెట్టారు.

పాపం! గీతకు వీళ్లు ఎందుకు వచ్చింది తెలియదు. ఏమిటే యీరావటం చెప్పా పెట్టకుండా అంది గీత.

నిన్ను చూడటానికి. సంబంధం ఖాయం చేసుకోవటానికి, నిన్ను మా యి.టికోడలిగా చేసుకోవటానికి, నిన్ను మా అన్నయ్య భార్యగా చెయ్యటానికి, నిన్ను నా వదినగా పొందటానికి. ఇప్పుడర్థమైందా మీ యింటికి ఎందుకొచ్చామో అని ముగించింది రజిని విలన్. భాణు పెట్టి.

అయితే యీసంగతి మీ నాన్నతో చెప్పి తీసుకు వచ్చావన్నమాట. నాతో మాట మాత్రమయినా చెప్పకూడదా! అంది గీత.

నాపేరు ఎందుకమ్మా నీ కోపం. నేనేం చేశాను. అన్నీ అయ్యాక మీరూ మీరు ఒకటే చివరికి నేనే పరాయిదాన్ని అవుతాను అంది రజిని.

వాళ్లే ఊరుకో మరి కెందుకీ గొడవ అదిగో వాళ్ళ మి మాట్లాడుకుంటున్నారో విందాంరా అంటూ అటు దారి తీశారు యిద్దరు.

ఏమ్మా గీతా! ఇన్ని రోజుల నుంచి దాచాలని చూచావా? ఈయన అంతా చెప్పాడు లే. ఇక నువ్వు ఒక యింటి కోడలివి కాబోతున్నావు. అంటూ చిరునవ్వు నవ్వుతూ అన్నాడు కోటేశ్వరరావుగారు

మేమిద్దరము చిన్నప్పుడు ఏ మనుకున్నామో తెలుసా రజిని, నీ కూతుర్ని నాకొడుక్కి, నాకూతుర్ని నీ కొడుక్కి ఇవ్వాలని అనుకున్నాము. ఈ రోజు ఆ మాట నెరవేర్చుకున్నాము. ఇలా వాళ్ళాత్తుగా కలుసుకుంటామని కలలో కూడా అనుకోలేదు. అన్ని విషయాలు మాట్లాడుకుని లేచారు తండ్రీ కూతురు.

నువ్వు చాలా అదృష్టవంతురాలివి అన్నట్టుగా చూచింది గీత వంక రజిని. అందరి దగ్గిరా సెలవు తీసుకుని బయలు దేరారు. ఆ రోజు గీత ఆనందానికి మేరలేదు.

* * *

గీతా, కృష్ణల వివాహం యింకా ౨౮ రోజులుంది. వచ్చే చుట్టాలతో యిల్లంతా నిండింది. రజిని సంతోషం చెప్పనక్కరలేదు. ఇంటికి తనే పెద్దలు అయినట్టుగా తిరుగుతున్నది. చెల్లి పెండ్లివిడి చూచి కృష్ణ తనలో తానే నవ్వుకున్నాడు. ఆ రోజు నుండి గీత కనిపించలేదు. మంచి రోజు చూచి పెళ్ళి బట్టలకయి కృష్ణ, రజినీ, తండ్రిబజారుకు బయలుదేరారు. దగ్గరదగ్గరగా నాలుగువేల ఖరీదు గల గుడ్డలు కొన్నారు.

ఇంటికంతా సున్నం వేయించారు. తోటంతా శుభ్రం చేయించారు. ఆతోటంలో రజినికి ఎంతో యిష్టం. అందుకే దగ్గరుండి జాగురుతీయించింది. ఇల్లంతా ఎంతో చక్కగా అలంకరించింది.

పెండ్లికి ముందు రెండు రోజులు గీతను స్వయంగా తానే పెండ్లికూతుర్ని చేసింది. అబ్బా! ఇప్పుడు నువ్వెంతబాగున్నావు గీతా! ఇప్పుడు నువ్వన్న య్యే చూడాలి కాని, ఒక ఖైఖుకు ఎగరగొట్టుకు పోతాడు. అటూ ఎగతాళి చెయ్యటంమొదలుపెట్టిందిరజిని. గీతను వదలి ఎక్కడికి పోవటంలేదు రజిని.

అన్నయ్యరాలేదాఅంటూ అడిగాడు లక్ష్మీకాంతంగారు. ఇంకా రాలేదు, ప్రొద్దునవెళ్ళాడు. ఇప్పుడురెండయింది, యింతమట్టుకు రాలేదు. రజిని కూడా అన్నకొరకు ఎదురుచూస్తున్నది. అంతలోనే ఎక్కడ నుండో వచ్చాడు కృష్ణ. అన్నయ్యా భోజనానికి రా అంటు పిలిచింది రజిని.

చెల్లి నువ్వు తిను. నేను యిప్పుడు తినను. నేను యిప్పుడేతినివస్తున్నా. ఈ ఒక్కపూటకు క్షమించు. నా స్నేహితుడు, ఎంత వద్దని బ్రతిమాలినా వినలేదు. అందుచేత అక్కడే తిని వచ్చాను. ఇంటిపద్ద మాచెల్లి తోపాటు తినకపోతే పూరుకోదని ఎంతచెప్పినా ప్రయోజనం లేకపోయింది. అన్నాడు నవ్వుతూ.

ఎవరో అంత ప్రియమైనస్నేహితుడు అని ప్రశ్నించింది రజినీ. రేపు నాపెండ్లికి వస్తాడుగా అప్పుడుచూడు చాలా మంచివాడు, అన్నాడు కృష్ణ. ఎలావుంటే నాకేమి? అంది కోపంగా అయ్యో యింతలోనే కోపంవస్తే ఎలా అన్నాడుమళ్ళీ.

* * *

గీతా కృష్ణల వివాహం ఘనంగా జరిగింది. ఆరోజు సాయంకాలం కృష్ణ తన మిత్రుల సందరినీ విందుకు రమ్మని ఆహ్వానించాడు. ఆ విందుకు గీత స్నేహితులు, రజినీ స్నేహితులు కూడా వచ్చారు. డిన్నరు పూర్తయింది. ఎక్కడి వాళ్ళక్కడ వెళ్ళిపోయారు. కాని కృష్ణ చెల్లెలుకు చెప్పిన ప్రకారం భాస్కర్ అనే మిత్రుని తన చెల్లి రజినీకి పరిచయంచెయ్యటానికి పంటయింట్లోవున్న రజినీని పిలిచాడు, హాల్లో అడుగుపెట్టిన రజినీ సోఫాలో కూర్చున్న వ్యక్తిని చూడగానే ఒక్కసారి ఆశ్చర్యపడింది. పేపరు చదువుతున్న భాస్కర్ పాదాలచప్పుడు విని తల పైకెత్తాడు, ఎదురుగా తన కాలేజీ స్టూడెంట్ రజినీ.

ఒరేయ్! కృష్ణా! రజినీ మీ చెల్లా? అన్నాడు ఆశ్చర్యపోతూ భాస్కర్. వాట్ మాచెల్లెలునీకు తెలుసనన్నమాట అన్నాడు కృష్ణ . బాగుంది మనస్నేహం నేను ఎక్కడ పనిచేస్తున్నానో తెలుసా నీకు. రజినీ కాలేజీలో నేను ఇంగ్లీషు లెక్చరర్ని అన్నాడు పెద్దగా నవ్వుతూ. అయితే మరీ మంచిది. ఆ సంగతి నా కెన్నడూ చెప్పలేదేం. ఏది ఏమయినా కాని మంచి కావలసింది స్నేహం. అంతే. ఇంతలో వీళ్ల సంభాషణ విని అటుగావచ్చింది వాళ్ల అమ్మ.

అమ్మామరీ, ఇతను నాస్నేహితుడు పేరు భాస్కర్, రజినీ కాలేజీలో లెక్చరర్. అంటూ పరిచయం చేశాడు.

శాంతమ్మగారు కళ్లింత చేసుకుని చూస్తూ బాబూ, మీ అమ్మ నాన్నగార్లి పేర్లుఏమిటీఅని ప్రశ్నించింది. ఆమెలలా అడగటంచూచి అన్నాచెల్లెలిద్దరూ ఒకరి మొఖం ఒకరు చూచుకున్నారు. మా నాన్నగారి పేరు రంగనాథం తల్లి పేరు పార్వతి అన్నాడు భాస్కర్ ఇదేమిటో అర్థంకాక.

భాస్కర్ ఆమాట చెప్పగానే ఒక్కసారిగా తెల్లబోయింది. ఆనందంతో దగ్గరకు వచ్చి నాయినా బన్నాళ్లకు కనిపించావురా, అంటూ ఒక్కసారిగా మేనల్లుణ్ణి ఆలింగనం చేసుకుంది. శాంతమ్మ ఒరేయి బాబూ బాబూ, నన్ను గుర్తుపట్టలేదేం? నేను నేనురా నీ మేనత్తనిరా అంటూ ఆవిడ ఉప్పొంగిపోయింది. అమ్మానాన్నా ఎక్కడున్నారు అంటూ ఊపిరాడకుండా ప్రశ్నల వర్షం కురిపించింది.

అత్తయ్యా! నువ్వా! నిన్ను గుర్తుపట్టలేక పోయాను. ఎప్పుడో చిన్నతనంలో చూచాను నిన్ను అంటూమిన్నకుంటాడు. ఒరేయి చూస్తారేమ్రా! పిడెపరో తెలుసా మీ బావరా! మీ బావ! ఒక్కప్పుడు నీతో చెప్పాను చూడు మీనాన్నగారిచెల్లెలనీ, పోట్లాడుకుని విడిపోయారనీ, వాళ్ళెక్కడున్నదీ తెలియదనీ. ఆమె కొడుకే వీడు. ఎంత పెరిగావురా ! మళ్ళీ నిన్ను చూస్తానను కోలేదు. అయితే యీ రోజు చాలా మంచిరోజుఅనుకున్నారు. రజినీమాత్రం ఆ షాక్‌నుండి యింకా తేరుకోలేదు. అలాగే చూస్తూ నిలబడిపోయింది.

రజినీ, నువ్వూ, నీబావా చిన్నప్పుడు ఆడుకుంటుంటే మీ అత్తయ్య ఎంత సంతోషించేదో. పాపమది పెండ్లికూడా చూడలేకపోయింది. బాయినా బాబు, నువ్వు పెళ్ళి అమ్మానాన్నను ఒకమాటు తీసుకొనిరా అనిచెప్పింది. ఆలాగే అత్తయ్య. ఆరోజునుండి అమ్మమిమ్మల్ని కలవరించనిరోజులేదు. నాన్న కూడా చాలా బాధపడుతూనే వుంటాడు అన్నాడు. బాధగా భాస్కర్.

ఇక ఆయిపోయిందేదో ఆ యి పోయింది. ఆ విషయాలు యింక యిప్పుడు వద్దు. ఒరేయి, బావా ! పద, అత్తయ్య మామయ్యని తీసుకొనివద్దాం. అంటూ భాస్కర్ మరీతీసుకొని బయటికి వచ్చాడు కృష్ణ.

* * *

ఆరాత్రి రజినీకి నిద్రపట్టలేదు, ఏదో ఆలోచిస్తున్నది. కాలేజీలో తనచే పరీక్షగా చూసే ఆకళ్ళరరేవా యీ బావ. చేసెంత అదృష్టవంతురాల్ని. అందరితో ఎంత బాగా మాట్లాడుతాడు! చాలా హుషారైన మనిషి. ఎప్పుడు నిద్రపట్టిందో తనకే తెలియదు. మరుసాటి 7 గంటలకు నిద్రమండి మేల్కొన్నది రజిని. ఇల్లంతా వెళ్ళికి వచ్చినవారితో హడావిడిగావున్నది. అత్త ఎంతమంచిది! అయినా కేసెంత అదృష్టవంతురాల్ని. ఎంత మంచి బావ. ఇక నా కే మి తక్కువ.

చెల్లాయి, ఇంకా నిద్రలేవ లేదా? అంటూ లోపలకు వచ్చాడు కృష్ణ. అన్నమాట వినగానేకళ్లు మూసుకుంది. అది గమనించిన కృష్ణ, మెల్లగాదగ్గరకు వచ్చి అంతానే గమనించాలే. ఇకనీ అటలు సాగవులే. క్రింద కాపు పిలుస్తున్నాడు అని అన్నాడు ముసుగు తీస్తూ.

ఒక్కసారి లేచి కూర్చుని. మ హా దొరికాడులే కాపు! అంది మూతి బిగించి. నీకు నచ్చలేదా? కాకు మాత్రం బాగా నచ్చాడు తెలుసా అన్నాడు కొంటెగా. అదినరేళే నిన్ను క్రింద పడిన పిలుస్తున్నది పద అటూ క్రిందికి పరుగెత్తింది.

ఏమ్మా! ఇప్పుడే లేచావా? అంటూ ఎదురొచ్చింది అత్త పార్వతమ్మ. లేదత్తయ్యా చాలా సేపయింది. మీ రంతా కాఫీలు తాగారా అంది రజిని.

ఆరాత్రి పార్వతమ్మ మెల్లగా కదిలించింది. అన్నయ్యా! రజినికి, భాస్కరుకు పెండ్లిచేస్తే బాగుంటుందని నాకు తోచింది. మరి నీ అభిప్రాయం మేమిటి? అని ప్రశ్నించింది. చిన్నతనంనుండి ఒకటిగా తిరిగేవారు. ఈడూ జోడూ బాగా వుంటుంది.

నువ్వు అడిగితే నేను కాదంటావా, మొదటినుండి నా యభిప్రాయంకూడా అదే అన్నాడు లక్ష్మీకాంతంగారు. ఇది వింటున్న కృష్ణ తృప్తిగానవ్వుకున్నాడు.

భాస్కర్‌కు కాలేజీ పైమపటంవల్ల త్వరత్వరగా నడుస్తున్నాడు. దారిలో ఎదురుగా వస్తున్న ఒక వ్యక్తిని చూచి అదిరిపడ్డాడు. అవిడ దగ్గరకు వచ్చి, ఏమండీ? వారం రోజులైంది మీరొచ్చి. అప్పటినుండీ మళ్ళీరావేలేదు. కాబు మిమ్మల్ని పదే పదే కలవరిస్తున్నాడు అంది ఆవిడ.

ఆఁ! ఆఁ! నేను సాయంకాలము వస్తాను. ఇప్పుడు నాకు పైమయింది. అంతా అప్పుడు మాట్లాడు కుందాము అన్నాడు తప్పించుకోవటానికి. మీ కు పుణ్యముంటుంది. మిమ్మల్ని నమ్ముకున్నాము. కాకు అన్యాయం చెయ్యకండి అంది వేడుకుంటూ దీనంగా. అబ్బబ్బ! ఎక్కడికి పోయినా యీ ఏడ్పులూ. పెడలోబుల తగ్గేటట్లులేవు కాస్కాడూ వస్తానని చెప్పేది. నేను కాస్త గౌరవంగా బ్రతకటం నీకు యిష్టం లేదా? అన్నాడు చిరాకుపడుతూ.

అంతమాట అనకండి. మీ కొరకేకదా నా వాళ్ళ నందర్నీ వదలుకొనివచ్చింది. నేను మీ పనులకేమీ అడ్డురాను. నన్ను అన్యాయం చెయ్యకండి. అదే నాకు కావలసింది. పాయంకాలం వస్తారు కదూ. మీ కొరకు ఎదురుచూస్తూ వుంటాము, అంటూ ఆమె ఎంత చెప్పినా వినిపించుకోకుండా అక్కడ మంది కదలిపోయాడు భాస్కర్.

భాస్కర్ విశాఖపట్టణంలో పని చేస్తున్నవుడు వాళ్ళ కాలేజీలో చదువుతూ వుండేది ఆ అమ్మాయి. ఆ అమ్మాయి పేరు కుసుమ. వాళ్ళ తల్లి దండ్రులకు ఇద్దరు కూతుళ్లూ, ముగ్గురు కుమారులు. వాళ్లు చాలా గొప్పకుటుంబానికి చెందినవాళ్లు. ఒకరోజు భాస్కర్‌కు కుసుమతో పరిచయం కలిగింది. కొంతకాలం గడిచాక కుసుమకు పెద్దపెద్ద ఆశలు చూపి, మోసం చేసి సొత్తాదాకాదు తీసుకువచ్చాడు. నిజమేనని నమ్మి కుసుమ తన తల్లి దండ్రులనందరినీ వదలుకొని భాస్కర్ వెంటవచ్చింది. ఆ ఫలితంగానే ఆతని కొక కొడుకు పుట్టాడు. ఆ కుసుమవద్ద డబ్బున్నంతకాలం బాగానే చూచాడు. కాని అంతా అయిపోయిన తర్వాత కుసుమను అతిహీనముగా చూడ్డం మొదలుపెట్టాడు. వారంరోజుల కొకసారి వెళ్ళివస్తూవుండేవాడు. ఈ ఒక్కఅండకూడా పోతే ఎలాగ అని ఆమె ఊరుకుంటూ వుండేది. ఎవ్వరికీ తెలియకుండా ఒక యింటిలో వుంచాడు. పోనీ నన్ను పెండ్లి చేసుకోండి అని బ్రతిమాలినా. చేసుకున్నవాళ్లందరు ఏం సుఖపడుతున్నారు, వాళ్ళకన్న యింకా మనమే నయం. నన్ను నమ్మలేకుండా వున్నావా ? అలాంటప్పుడు నాతో ఎందుకువచ్చావు. నిన్ను యిప్పుడు ఎవరూ ఆపరు. కావాలంటే మీయింటికి వెళ్ళు అని కెదిరిస్తాడు.

పిల్లవాడు నాన్న ఎప్పుడు వస్తాడు అని ఒకటేకలవరింతలు. అటువంటప్పుడు ఆ తల్లి మనస్సు ఎంత కుమిలిపోతుందో ఆ భగవంతునికే తెలియాలి. పిల్లవాడు తండ్రిమీద బాగా బెంగపెట్టుకున్నాడు. ఈ విధంగా చేస్తాడని పాపమా అమాయకురాలయిన తల్లికి యిత కూడా తెలియదు, ఎవ్వరికీ తెలియకుండా అంతా నాటకం ఆడిస్తున్నాడు. ఇప్పుడింకొక అమాయక ప్రాణికూడా బలికాబోతున్నది. ఆ క్రూరుడి చేతుల్లో.

* * *

కాలేజీ వదలగానే అన్నమాట ప్రకారం కుసుమ యింటికి వచ్చాడు. భాస్కర్. వెళ్ళకపోతే తన రహస్యం బయటపడుతుందని, యీ రోజు ఏదో ఒకటి తేల్చుకోవాలని వెళ్లాడు. లోపలికి అడుగుపెట్టగానే యింట్లో కాకు మంచంమీద ఒక ప్రక్కన దిగులుగా కూర్చుని వుంది కుసు

సత్యజిత్ రాయ్‌కు మెగసేసే అవార్డు

మానవ, జీవితాన్ని వాస్తవికంగా చలన చిత్రాలలో చిత్రీకరించినందుకు గాను బెంగాలీ దర్శకుడు సత్యజిత్ రాయ్‌కు మెగసేసే అంతర్జాతీయ అవార్డు ఇవ్వడానికి మెగసేసే సంస్థ నిర్ణయించింది. ఈ బహుమానం 10 వేల డాలర్లు. అంటే 1లక్ష 50వేల రూపాయలతో సమానం. ఈ అవార్డును గురించి వారాంతంలోగా అధికారప్రకటన వెలువడుతుంది.

కొత్త స్టూడియోలకు త్వరలోనే స్థలాల కేటాయింపు

నగరంలో మరి రెండు కొత్త స్టూడియోల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం విజయవాడ రోడ్డులో ఇవ్వదలచిన స్థలాన్ని మరోవారం పది రోజులలో ఎల్. వి. ప్రసాద్, ఎన్.టి. రామారావులకు అప్పగిస్తారని తెలుస్తున్నది. అటవీ శాఖకుచెందిన అస్థలం సమాచారశాఖకు అప్పగించడంజరిగినది. ఇప్పుడు లేఔట్ సిద్ధపరుస్తున్నారు. ఈలోగా ఇతర లాంఛనాలుకూడా పూర్తిచేస్తున్నారు.

* * *

జపాన్ యువతితో యోగ్‌కపూర్ వివాహం

"అమన్" చిత్రానికి సహాయదర్శకుడుగాపనిచేసిన యోగ్‌కపూర్ జపాన్ యువతి అత్సుకొసాల్కోను జూలై 27వ తేదీనాడు లోంబాయిలో వేదోక్తంగా వివాహమాడారు.

జపాన్‌లో అమన్ షూటింగ్ సందర్భంగా యోగ్‌కపూర్‌కు నిప్పన్ సినీ ఆర్ట్స్ సంస్థలో పనిచేస్తున్న ఆ అమ్మాయితో పరిచయం వర్ధిల్లి ప్రణయంగా మారినది. ఇరువురు వివాహం చేసుకోవానికి నిశ్చయించుకుని ఇండియా వచ్చారు. ఆఅమ్మాయి హిందూమతాన్ని స్వీకరించి సునిత అని పేరు మార్చుకున్నది.

చిత్రభూమి

ప్రైవేట్ ఆధ్వర్యంలో ప్రపంచ చలన చిత్రోత్సవం ఏర్పాటు

-అక్కినేని సూచన

ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు కాన్ ఆస్ట్రేలియాలో మాదిరిగా మనదేశంలో కూడా ప్రైవేట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ చలన చిత్రోత్సవాలు ఏర్పాటు చేయాలని ప్రముఖ నటుడు అక్కినేని నాగేశ్వరరావు సూచించారు.

ఆస్ట్రేలియాలో జరిగిన ప్రైవేట్ చలన చిత్రోత్సవాలలో తెలుగు చిత్రం "అంతస్తులు" ప్రదర్శింపబడిన సందర్భంగా ఆ దేశంలో పర్యటించి వచ్చిన నాగేశ్వరరావు ఆ ఉత్సవ నిర్వహణా పద్ధతులు మనకు బాగా నచ్చాయని, ప్రభుత్వ ఆధ్వర్యంలో జరిగే చిత్రోత్సవాలు కాకుండా ప్రైవేట్ ఆధ్వర్యంలో కూడా ఇలాటి ఉత్సవాలు ఏర్పాటు చేస్తే బాగుంటుందని అభిప్రాయపడ్డారు.

ఆస్ట్రేలియా ప్రభుత్వం ఆ ఉత్సవాలకు ఎలా సహాయపడుతుందో అలా మనం కూడా ఆ పని చేయగలం. సహాయమే మైనాతగు తప్పక చేస్తామని అన్నారు.

విదేశాలకు తెలుగు చిత్రాలు

సదస్సులో "అంతస్తులు" చిత్రం ప్రదర్శనంగా తమకు కలిగిన అనుభవాలను వివరిస్తూ నాగేశ్వరరావు ఒక ప్రదర్శనానికి మాము ఆలస్యంగా వెళ్లినప్పుడు జరుగు తిరిగిపోతున్నారని, ప్రదర్శించగా టికెట్లు దొరకలేదని చెప్పారని. ఆ విషయం తమకు ఆనందంతోపాటు ఆశ్చర్యంకూడా కలిగించిందని అన్నారు.

"అంతస్తులు" చిత్రం అక్కడి ప్రేక్షకులకు బాగా నచ్చినదని చెబుతూ అక్కడ మాము చూచిన పలు భాషా చిత్రాలను మన తెలుగు చిత్రాలు కళా, సాంకేతిక విలువలు పరిశీలిస్తే కూడా ఏమాత్రం తీసిపోవని అన్నారు. అయినప్పటికి తెలుగు చిత్రాలను అంతర్జాతీయ ప్రదర్శనాలకు ఎక్కువగా పంపడంలేదని. ఎక్కడో నడుపాటం జరుగుతున్నదనిఅన్నారుదేశంలోతయారవుతున్న 1వికాపాలచిత్రాలను విదేశాలలో సమాన ప్రదర్శనాపాలాళం కల్పించడం అవసరమని అన్నారు. మన చిత్రాలను కూడా విదేశాలకు పంపితే మనకుకూడా ఇంకా మంచి చిత్రాలను నిర్మించి విదేశీ మారక ద్రవ్యాన్నిఆర్జించగలమన్నారు ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం శ్రద్ధ వహించి తెలుగు చిత్రాలకు అన్యాయం జరగకుండా చూడాలని నాగేశ్వరరావు కోరారు.

ఈ విషయంలోకూడా మంత్రి తప్పక తోడ్పడగలనని హామీ ఇచ్చారు.

ఆరంభంలో మండలి అధ్యక్షుడు రమేష్‌చంద్ర లాహోటీ అక్కినేని నాగేశ్వరరావు రాజేంద్రప్రసాద్‌లను ప్రశంసిస్తూ సన్మానపత్రం చదివారు. ఇదేసభలో ఇటీవల బెర్లిన్ చలనచిత్రాలకు కమిటీ సభ్యుడుగా వెళ్ళివచ్చిన నటుడు,పార్లమెంటుసభ్యుడుజగ్గయ్యకు కూడా సన్మానం జరగవలసినది. కాని మద్రాసులో షూటింగ్ కారణంగా ఆయన రాలేకపోయారు.

రచయిత శ్రీ పోతుకూచి సాంబశివరావు, నాగేశ్వరరావును, రాజేంద్రప్రసాద్‌ను ప్రశంసిస్తూ ప్రసంగించారు.

రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ మన తెలుగు చిత్రాలు ఏ విదేశ చిత్రాలకు కూడా ఏమాత్రంతీసిపోవని వాటిని ఇతోధికంగా ఇతర దేశాలలో ప్రదర్శించడానికి అవకాశాలు కల్పిస్తే మన నిర్మాతలుకూడా అంతర్జాతీయ రంగానికి సరిపడే చిత్రాలు నిర్మించగలరనిఅన్నారు.

సభానంతరం ఇంగ్లీషు పబ్లిసిటీలో సిద్ధిలో ప్రదర్శించిన అంతస్తులు చిత్రాన్ని ఆహ్వానితులకు చూపారు.

నగదు లేక వాయిదాల పద్ధతిన కొనండి

నేవీ ఉత్తమ కుట్టుమిషన్

ఎల్‌డర్

SEWING MACHINE FOR EVERY HOME

YLDER

ANDHRA SEWING MACHINE Co.
NAYAPOOL HYD-2 A.P.

35 సంవత్సరాల అనుభవం

అనేకవేలమందికి బాగుచేసినాము

వరిబేజము(బుడ్డు)బోదబుడ్డవ్వాడులకు ఆపరేషన్ లేకుండా బాగు చేయబడును.

వివరములకు:

రే అండ్ కో రిజిస్టర్డు

ఆసుపత్రి; నయాబస్ డిపో వద్ద

గాలిగుడా హైదరాబాదు. ఫోను: 42870

KCS

స్వాతంత్ర్యదినంనాడు 'చక్రపర్తి చిత్ర' చిత్రానికి ముహూర్తం

వ్యాపారదృష్టితో కాకుండా కేవలం కళాపోషణ దృష్టితో చిత్రాలు నిర్మించడానికిసిద్ధుడు నాగేశ్వరరావు దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు కలిసిస్థాపించినచక్రపర్తి చిత్ర వారి తొలిచిత్రానికి ఈనెల 15వ తేదీనాడు ముహూర్తం జరుగుతుంది. కేంద్రమంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి "చక్రపర్తి చిత్ర"చిహ్నాన్ని ఆవిష్కరిస్తారు. రాష్ట్రసమాచార శాఖ మంత్రి కొండా లక్ష్మణ్ కెమెరా స్విచ్ ఆన్ చేస్తారు.

హిందీ రచయిత ధారా ప్రాసన ఒక చిన్నకథ ఆధారంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇది కేవలం ప్రయోగాత్మక చిత్రం. దీనిలో సంప్రదాయ సిద్ధంగా మనకు సినిమాలలో కనిపించే హీరో లేడు. హీరోయిన్ అనలులేదు. ముఖ్య పాత్రలు ఒక వృద్ధుడు, కొందరు బాలురు.

వృద్ధుని పాత్రను నాగేశ్వరరావు స్వయంగా నిర్వహిస్తారు. బాలురలో ముఖ్యపాత్రధారికి పబ్లిక్ స్కూల్ విద్యార్థిని ఒకరిని ఎంచుకున్నారు.

ఇది కేవలం కళాదృష్టితో ఆత్మసంతృప్తి కోసము రసికుల కోసము నిర్మిస్తున్నాం.గనుక ఆర్థికంగా ఇదిఎలా పోతుందనే ఆలోచనలేదని తమ కళాపిపాస తీర్చుకోనడము రసికులైన సహృదయులు బాగుందంటే తృప్తి చెందడము ఇవేలక్ష్యాలని నాగేశ్వరరావుఅన్నారు.

ఈ చిత్రాన్ని అధిక భాగం బొట్ డోర్ లో చిత్రీకరిస్తారు.

* * *

"నిండుమనసులు" 11వ విడుదల

శ్రీ వెంకటేశ్వర స్వామి పిక్చర్స్ వారి తొలి చిత్రం "నిండుమనసులు" కూడా త్వరలో విడుదల కానున్నది. ఈ చిత్రంలో ఎస్. టి. రామారావు, చేవికి, ముఖ్యపాత్రధారులు. ఎస్. డి. లాల్ దర్శకుడు. ఈచిత్రంలో పెళ్ళినన్ని వేళాలను హైదరాబాద్ లో బొట్ డోర్ లో చిత్రీకరించారు.

* * *

మధుపిక్చర్స్ చిత్రం షూటింగ్

మధుపిక్చర్స్‌వారి తొలి సాంఘిక చిత్రం రెండవ షూటింగ్ షెడ్యూల్ ఇప్పుడు నగరంలోని శ్రీసారథి స్టూడియోస్‌లో కొనసాగుతున్నది. నాగేశ్వరరావు, జానకి, చలం,చంద్రమోహన్, ఛాయాదేవి, కనకదుర్గ, విజయనిర్మల మొదలగువారు పాల్గొంటున్నారు.తొలి షెడ్యూల్‌లో మూడు రీళ్ళు సిద్ధపరచినట్లు తెలుస్తున్నది. దర్శకుడు వి. మధుసూదనరావు.

* * *

"మాయింటిమహాలక్ష్మి" ఆధారంగా హిందీచిత్రం

తెలుగులో ఉత్తమచిత్రంగా రాష్ట్రపతి ప్రశంసాపత్రాన్ని పొందిన "మాఇంటి మహాలక్ష్మి" చిత్రాన్ని నిర్మాత కె.సి. గులాటీ ఆలోక్ పిక్చర్స్ బేనర్ క్రింద హిందీ చిత్రంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి కె. ప్రత్యగాత్మ దర్శకత్వం వహిస్తారు. ఈస్టీమ్‌స్ కలర్ లో నిర్మించే ఈచిత్రానికి కళ్యాణ్ జీ-ఆనంద్ జీసంగీత దర్శకులు.

* * *

"వసంతసేన" ఈ నెల 10వ తేదీన విడుదల

శ్రీకృష్ణప్రొడక్షన్స్ వారి భారీ ఎర్జ చిత్రం "వసంతసేన" ఈ నెల 10వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా విడుదలవుతున్నది. అందులోవసంతసేనగా పద్మిని వారుదత్తుడుగా అక్కినేని నాగేశ్వరరావు నటించారు. ఇంకా ఎస్. వి. రంగారావు, రేలంగి, కృష్ణకుమారి, అంజలీదేవి మొదలగువారు నటించారు.

* * *

"సత్యమేజయం" విడుదలకు సిద్ధం

అందిరారపిక్చర్స్‌వారి "సత్యమేజయం" విడుదలకు సిద్ధంగా ఉన్నది. ఈ చిత్రంలో శోభన్‌బాబు, రాజశ్రీ, గుమ్మడి, రమణారెడ్డి ముక్కామల, బాలకృష్ణ రామబాబు, రాజబాబు, వాణిశ్రీ నటించారు. పి.వి. రామారావు దర్శకుడు.

* * *

హీరోగా సునీల్ దత్ సోదరుడు సోమ్‌దత్

సుప్రసిద్ధనటుడుసునీల్ దత్ సోదరుడు సోమ్‌దత్ అజంతాఆర్ట్స్ పిక్చర్స్ వారి కొత్తఫ్యామిలీ కలర్ చిత్రం "మస్ కీజీత్" లో హీరోగా నటిస్తున్నాడు. ఈ చిత్రం షూటింగ్ ఇటీవల మద్రాసులోని తరణి స్టూడియోలో ప్రారంభమైనది. ఏమిళ చిత్రం "కుమారి సెల్" ఆధారంగా హిందీలోనిర్మిస్తున్న ఈ చిత్రంలో శీతా బండాచార్జీ, వినోద్ ఖన్నా సంధ్యారాణి (తెలుగు) టిమ్ ప్రకాశ్, రాజేంద్రనాథ్, ముక్రి. నానాపల్సీకర్, అన్వర్ హుసేన్ జీవన్, షమ్మి, మనోరమ, అదలానచ్ దేవ్ నటిస్తున్నారు. దర్శకుడు ఆదుర్తి సుబ్బారావు, ఛాయాగ్రహణ దర్శకుడు పి. ఎల్. రాయ్.

(ఒక పేజీ తరువాయి)

పిల్లవాడే నిదర్శనం. ఇదేనా మీ గొప్పతనానికి మీ మంచితనం.

ఇదంతా చూసి తల్లీ, తండ్రీ,అత్తా, మామా, బావా, అందరూ హడావిడిగా అక్కడికి వచ్చారు. భాస్కర్ తల్లి దగ్గరకు వచ్చి ఏమిటిరా యిదంతా? నిజమే నా? మేమందరం చచ్చామనుకున్నావా మాతో ఎందుకు చెప్పలేదు. ఆనవరంగా ఒక ఆడదాని బ్రతుకు పాడుచేద్దా మనుకున్నావా? అని బాధ పడ్డది.

కుసుమను రజనీ లోపలికి తీసుకు పోయింది. అక్కా! నాకు విశ్రాంతి తీసుకో అంటూ కుర్చీలో కూర్చోబెట్టింది. చెల్లీ! నేను విశ్రాంతి కొరకు రాలేదిక్కడికి. జేరొచ్చిన పని పూర్తయింది. అదే నాకు తృప్తి. ఇక నేను వస్తా అంటూ లేవబోయింది.

అక్కయ్యా! నామాట ఒక్కటి వినుమ. ఈ పూటకు యిక్కడవుండు నే నెలాగో బావ నొప్పించి ఎలాగైనా నీ కుటుంబాన్ని నిలబెడతానని మాట యిస్తున్నాను. అంటూ కుసుమచేతిలో చెయ్యి వేసింది రజని.

చెల్లి! నాకు బ్రతుకు మీద ఆశలేదు. ఎప్పటికైనా నా మీరందరూ బాగుంటే నాకదేచాలు. నేనుపోయినతర్వాత బాబును చెంచే భారాన్ని నీ కప్పగిస్తున్నాను. ఇదే నువ్వు నాకు చెయ్యవలసిన ఉపకారం. అంది కిళ్లు మూసుకుంటూ. లేదక్కా.నువ్వలాపోవటానికి వీలులేదు. బావ యిక యిప్పుడైనా నా బాగు పడతాడనే నమ్మకం వుంది అంది రజని.

పెళ్ళికి వచ్చిన వారందా ఎక్కడి వారక్కడ వెళ్ళిపోయారు.

* * *

అక్కయ్య జీవితం బాగుపడి ఒక దారికి రావాలంటే తను పెళ్ళి బావకు నచ్చచెప్పాలి. అక్కయ్య మనస్సు ఎలాంటిదో తెలియజెప్పాలి. ఏదో ఒకటి చెయ్యకపోతేఅనవసరంగా వాళ్ళ జీవితాలు నాశనమవుతాయి.అని ఒక నిశ్చయానికి వచ్చింది రజని.

ఆ రాత్రి భాస్కర్ గదిలోకివచ్చింది రజని రజనీ! నా మీద కోపం వచ్చిందా అన్నాడు ముఖం ఆదోలా పెట్టి భాస్కర్.

లేదు బావా! లేదు. నీ మీద నాకు కోపం లేదు. ఇప్పటికైనా మించిపోయిందిలేదు. అక్క మనస్సు ఎంతనున్నితమైనదో గ్రహించావా నువ్వు యింత చేసినా నీ మీదనే ఆశ పెట్టుకుని ఉన్నది ఒకసారి ఆ పసిదాని ముఖము చూస్తే ఎటువంటి వాళ్ళ మనస్సయినా కరుగకపోదు. నువ్వు దురదృష్ట వంతుడవు. అక్కమనస్సు అనవసరంగా గాయపరచావు. ఈ మాట నాకు ముందే చెప్పితే నేనెంతో సంతోషించేదాన్ని. ఇప్పటికైనా మీరిద్దరు అన్యోన్యంగా వుంటే చేమంతా చాలానంతోషిస్తాము. అత్తయ్య ముఖం ఒక్కసారి చూడు. యీ మాట చిన్నదగ్గరనుండీ ఎంతగా కుమిలిపోతోందో. కొడుకు, తల్లిదండ్రులను ఎంత సుఖపెట్టాలి బావ! నే నిలా చెప్తున్నానని ఏమీఅనుకోవద్దు. అయినా నీకు నేను చెప్పాల్సినదాన్ని కాదు. నీవుకూడా ఒక్కసారిఆలోచించు. అంది రజని.

రజనీ! నీదెంత మంచి మనసు. నీకు తెలిసినంత నాకుతెలియకపోయింది. నీవు చెప్పిన ప్రకారం తప్పకుండా చేస్తాను. నేను చేసినదానికి యిప్పుడు విచారించుచున్నాను. నాగురించి ఎంతమంది మనస్సులు బాధపడుతున్నాయో యిప్పుడు తెలుసుకున్నాను అంటూ తలదించుకున్నాడు భాస్కర్.

అదే బావా! నాకు బావలసిందికూడ నువ్వు, అక్కయ్య కలసి సుఖంగావుంటే

సినిమా డైరీ

నటరాజ్	—	జమీందార్
కమల్	—	భామా విజయం
అంజలి	—	దేవుని గెలిచిన మానవుడు
రాజేశ్వర్	—	పురవురానికథ
దీపక్	—	దేవుని గెలిచిన మానవుడు
అలంకార్	—	దొరికితే దొంగలు
సాగర్	—	మరవురాని కథ
ప్రకాశ్	—	మరవురాని కథ
స్టార్‌లైట్	—	ఇక యాద్ కిసీకి ఆతీహై
రాయల్	—	గుణాపశోణాదేవికా
అజంతా	—	పూల్ బోర్ పిక్చర్
అశోక	—	పశోరాబ్రిడ్జ్
ఆశా	—	ఇక యాద్ కిసీకి ఆతీహై
సుపరంగ్	—	ఇక యాద్ కిసీకి ఆతీహై
లిబర్టీ	—	మసల్ లీడ్ పార్టీ
మినర్వా	—	చండన్ కాపాలికా
మనోహర్	—	కాశ్మీర్ కన్
మరుడ్	—	జహాజేగమ్
జనత	—	చండన్ కాపాలికా
ప్లాజా	—	పాల్ ఆఫ్ రోమన్ ఎంపైర్
ఎంబసీ	—	ఫ్రమ్ 007 విత్ లవ్
టివోలి	—	బ్యాటిల్ ఆఫ్ ది బల్జ్
డ్రీమ్‌ల్యాండ్	—	థి గరల్స్, ఆఫ్ థీచ్
ప్యాలెస్	—	స్మగ్లింగ్ ఏజెంట్
లక్ష్మి ప్రకాశ్	—	థి మాన్ ఫ్రమ్ రియో
చిత్రాణి	—	కిల్లర్ స్పై 009
దిల్షాద్	—	మేగ్నీ ఫిసెంట్ సెవెన్ ఆర్ ఫ్లయింగ్

ఆదర్శజీవులు

నాకదేచాలు. అత్తయ్యకు నే నెలాగో చెప్పి ఒప్పిస్తాను. నాసంగతి తరువాత చూసుకుంటాను. ఇప్పుడు తొందరే ముంది. నామనస్సు అర్థంచేసుకున్నావు గాని యీమాత్రం అక్కయ్య మనస్సు తెలుసుకోలేక పోయావు అందిరజని.

లేదురజనీ, ఇప్పుడుతెలుసుకున్నాను నీమాట ప్రకారం చేస్తాను. ఇదిగోమాట కూడా యిస్తున్నాను అని రజనీ చేతిలో చెయ్యివేశాడు భాస్కర్.

ఒక్క నిట్టూర్పు విడిచింది రజని.

* * *

నీ మేలు తీర్చుకోలేను చెల్లీ! అంది కుసుమ ఆనందంగా. రజనీ చేతులు పట్టుకుని, నాదేముంకక్కయ్యా! అంతా నీ అదృష్టం. అంది రజని. ఇంటలో పిన్నీ, పిన్నీ అంటూ బాబు వచ్చాడు చేతుల నిండా బొమ్మలు పట్టుకుని, రజని బాబును దగ్గరకు తీసుకొని ఎక్కడినిరా నీకీ బొమ్మలు అంది-మరే పిన్నీ... అంటూ వచ్చీరాని మాటలతో ఆగిపోయాడు.

చూడక్కయ్యా! బాబు ఎంత ముద్దొస్తున్నాడు అంతా బావపోలికే. అంది రజని, అక్కా చెల్లెలు ఎమిటో చెప్పుకుంటున్నారు అంటూ వచ్చాడు భాస్కర్.

రండిరండి! బావగారు! మీ అబ్బాయి ఎలా మాట్లాడుతున్నాడో చూడండి. అదంతా నీ చలువ. బావా! ఇందులో నాదేమున్నది. అదంతా మీ అదృష్టం. మాటల సందర్భంలో కీత, కృష్ణలు అక్కడికి వచ్చారు. నీ నిమాకు రండి అంటూ నాన్నడు. నేను రాను. మీరు వెళ్ళి రండి అంది రజని ఆదేమి కుదరదు. ఇంత త్యాగం చేసినావు కనుక దానికి ప్రతిఫలంగా తన తృప్తికోసం తీసుకుపోతున్నాడు బావ. మనమిలాంటి చిన్నచిన్న ప్రజంట్లు తీసుకోముకదూ చెల్లాయి అన్నాడు కృష్ణ. అందరూ నవ్వుకున్నారు.

కాలచక్రంలో రోజులు వారాలు, నెలలు గడిచిపోతున్నాయి. భాస్కర్ జీవితం చాలా ఆనందంగా సాగిపోతున్నది. రజనీ మాత్రం పెండ్లి చేసుకోలేదు.

రోజూలా సాయంకాలంబాబునుతీసుకొని అలా విహారానికి బయలుదేరింది రజని. బాబు రజనీని వదలి వుండలేక పోతున్నాడు. బాబు అంటే రజనికిపంచప్రాణాలు. బాబూ ఆ దేశిలోనిబంతితో ఏమి చేస్తావు. దీనితో ఆడుకుంటూ మరే పార్కుకు వెళ్ళద్దూ? అక్కడ మంచి మంచి పూలుచెట్లుంటాయి. చాలా మంది పాపకు వస్తారు. వాళ్ళతో ఆడుకుంటూ వుంటూఅంటూ కళ్ళు త్రిప్పితూ ముగింపాడు. బాబుకు మాటలుకూడా బాగా వచ్చాయి. వాడితో మాట్లాడాలంటేనే కష్టం. ఎప్పుడూ ఏదో పనిమీద వుంటాడు.

పార్కంతా పిల్లలతో, పెద్దలతో చాలా సందడిగా వుంది. రజని ఒక బెంచీ మీద కూర్చున్నది, బాబు ఆటనుచూస్తూ. పిల్లలందరితోను బాలు హుషారుగాగంతులువేస్తున్నాడు రజని ఏదో ఆలోచిస్తూకూర్చున్నది. ఇంతలో తనబాబుబంతిపోయిందంటూఏడ్చుకుంటూ వచ్చాడు. బాబు చూపినదిక్కునకు చూచింది. రజని. బంతి తీసుకుంటున్న సమీపమున యినుకు మీద ఒక వ్యక్తి కూర్చున్నాడు. ఆ వ్యక్తి బాబును పిలుస్తున్నాడు. బంతి తీసుకుంటూ రజని అతన్ని పరీక్షగా చూచింది. అతనెవరో కాదు. తన కాలేజీ ప్రెసిడెంటు ప్రవీణ్‌కుమార్.

రజనిని చూసి అతను ఓహ్! మీరా! యీ పిల్లవాడెవరు? అని బాబువైపు పరీక్షగా చూశాడు. మా అక్కయ్య కొడుకు. అంది రజని.

భలేవాడండి! నాదగ్గర ఎంత అబద్ధం చేశాడని. బంతియ్యకపోతే ఏమి చేస్తావు అని అడిగితే.మావిన్నికి చెప్పివస్తానుండు మొత్తానికి భలేవాడండి. అన్నంత పని చేశాడు.మిమ్మల్ని ఏమయినా అనివుంటే క్షమించండి అంది అతని వైపుచూస్తూ.

అబ్బే! అదేమీ లేదండి? మా యింటి వద్దకూడా చాలా మంది చిన్నపిల్లలున్నారు. కాలేజీనుండి యింటికొచ్చగానే ఇంత టిపిస్‌చేసి వాళ్ళందర్నీ దగ్గరకు తీసుకుని ఆడుకుంటూ వుంటాను. పిల్లలతో ఆడుకోవడం మహాసరదా! వాళ్ళ కల్లాకపటం తెలియని అమాయకులు. అందుకే నాకు బాబ్బాబ్బ ఎంతో యిష్టం. మీబాబును చూడగానే నాకు బాబ్బు గుర్తుకు వచ్చాడు" అన్నాడు ప్రవీణ్.

అతని విశాల మనస్తత్వానికి రజని ఎంతగానో లోలోపల సంతోషించింది.

ప్రవీణ్ చాలా బుద్ధిమంతుడు. అతని తెలివితేటలకు కాలేజీవాళ్ళు ఎంతగానో మెచ్చుకుంటారు. అతని ముఖంచూస్తే ఎంతో నిర్మలంగా వుంటుంది. లోపలెంకూడా గర్వం లేనతనికి, అందరితోను చక్కగా మాట్లాడుతాడు. రజని శాంతమూ, అచక్కదనం మాటలదోరణీ ప్రవీణ్‌కు నచ్చింది రజనితో మాట్లాడాలని అతనికి వుంటుంది. ఎందుకో రజని అంటే ఎంత అతనికి ప్రేమ.

బాబుపోయి డ్రెస్ భాస్కర్‌ను తెచ్చుకుని వాళ్ళదగ్గరకు తీసుకు వచ్చాడు. బాబును చూడగానే రజని కంగారుపడ్డది. నేను మాటలలో బాబు సంగతే మరిచాను అని బాధపడ్డది.

భాస్కర్‌ను చూడగానే ప్రవీణ్ తోట్రుపాటుతో లేచి నమస్కారంపండి అనుకుంటున్నాను. అంటూ రజనీవైపు చూశాడు.

రజనీ సూన్యంలోకి చూస్తూ వుండిపోయింది. రజనీ! నామాటకాదంటావా? అన్నాడు తిరిగి. లేదుబావా! నీమనస్సు కష్టపెట్టను. నీఇష్టప్రకారమేకానియ్యి. నా కొరకు మీరు కష్టపడటం నాకిష్టం లేదు.

రజనీ! నీకు అతను యిష్టంలేకపోతే చెప్పు. ఒద్దుబావా! ప్రవీణ్‌మనస్సునాకు నచ్చింది. అతని మనస్సు చాలామంచిది. అతనే నేనుకుంటాను. ఈ విషయం అక్కయ్యకు చెప్పావా? అంది బావ ముఖంలోకి చూస్తూ.

ఈ విషయం మీఅక్కయ్యకుకూడా తెలుసు. చాలా సంతోషించింది. ఎలాగైనా పప్పించమన్నది. నీవు నామాట నిలబెట్టినందుకు నేను ఎంతగానో ఆనందిస్తున్నాను. ముందు అన్నయ్యకు ఉత్తరం రాయి బావా! అన్నయ్యను చూచి ఇన్నాళ్ళు నేనెలావుండగలిగానో ఒక క్షణం కూడా వదలి వుండనిదాన్ని కాదు. రజనీ కండ్లలో నీళ్ళు తిరిగాయి.

రజనీ, పెండ్లికి అంగీకరించి నందుకు అందరూసంతోషించారు.ప్రవీణ్‌కుకూడా యీ వార్త తెలియగానే చాలా ఆనందంగా వున్నాడు. వాళ్ళ తల్లిదండ్రులను కూడా ఒప్పించాడు భాస్కర్. బావకు మనస్సులోనే కృతజ్ఞత తెలుపుకుంది రజనీ. పెళ్లి ఉత్తరం అందగానే రెక్కలు కట్టుకొని వాలాడు అన్నకష్ణ.

రజనీ, ప్రవీణ్‌ల వివాహం వైభవంగా జరిగింది. కృష్ణఆనందానికి అంతు లేదు. కానీ, ఆ సంతోషం ఎంతో సేపు నిలువలేదు. రజనీ అత్తవారింటికి బయలుదేరింది. కృష్ణ దుఃఖాన్నిఆపుకోలేకపోయాడు, తనగదిలోకివెళ్ళి తలుపు వేసుకుని తనివితీరా ఏడ్చాడు. ఎందుకో ఆహృదయావేదన ఆ ఆదర్శ జీవులకు వారికే తెలియాలి.

ఆంధ్రులకు అన్యాయం

(5వ పేజీ తరువాయి)

ఆలోచనకలిగినట్టులేదు. విశాఖ పడవల రేపుకు అంటూ 1966-67 లో 100 లక్షలు కేటాయించి గత సంవత్సరం మొదట్లో 75 లక్షలు చేశారు. ఈ 67-68 లో విశాఖ నౌకా కేంద్రానికి, డ్రైడాక్ యార్డుకు రెంటికి కలిపే అంటూ 110 లక్షలు హిందుస్తానీ షిప్ యార్డుకు సబ్సిడీ అంటూ 170 లక్షలు కేటాయించారు. ఈ రెంటికి 1966-67 లో 270 లక్షలు యిచ్చివుండగా 1967-68 లో డ్రైడాక్ యార్డుతో సహాకలిపి అంటూ 210 కేటాయించారు.

మొత్తంగా పరిశీలనచేస్తే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అశించినంతగాకూడా 1967-68 పాంచవర్షక ప్లానుకు కేటాయింపులు జరుగలేదు. ఉక్కుఫ్యాక్టరీ ప్రసక్తేలేదు. పారిశ్రామిక ప్రాజెక్టుల కేమి, నీటిపారుదల ప్రాజెక్టుల కేమి, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులకేమి కేంద్రం కేటాయింపులు ఆంధ్రప్రదేశ్ పురోగమనానికన్నా తిరోగమనంలో పడడానికే ఉపయోగపడేటట్లు కనిపించుతుంది.మన ప్రభుత్వం యిచ్చిన కేటాయింపులు కూడా తగ్గిపోయినవి, ఇటు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము తను సాధించలేకుండావుంది, కేంద్ర ప్రభుత్వమూ భయంగాని,వాత్సల్యంలేనివిధంగాచిన్నచూపు చూస్తూందనడ మేకాదు, అసలు ఇదొక రాష్ట్రమా అని తలుస్తున్నట్లు ప్రస్తుతం అవుతున్నది. ఈ సంవత్సరానికి బడ్జటు అంతా అయిన తర్వాత ఈ ప్లాను కేటాయింపులు రావడంతో ప్రజాప్రతినిధులు తమ అభిప్రాయాలు చెప్పలేకుండా పోయింది. అందుచే ఆంధ్రప్రజానీకం అప్రమత్తులై అటు నాగార్జునసాగర్ ప్రాజెక్టుకింద కనీసం 20 లక్షలు ఎకరాలు సాగుకు తేగల విధంగా, విద్యుచ్ఛక్తి ప్రాజెక్టులలో శ్రీశైలం. ఎగువ, దిగువ, దిగువ జీలేరులు సాధించేందుకు డ్రైడాకుయార్డు జింక్ స్మెల్టరు మున్నగు ముఖ్యమైన పరిశ్రమలు సాధించేంతవరకు నిరంతరపోరాటం జాగరూకతై మెలగాలి. లేకపోతే ఆంధ్ర భవిష్యత్తు అంధకారమే. అందుచేత ఆంధ్రప్రజానీకం కదలి ఆంధ్ర అభిప్రాయానికి దీటు పూనుతారని ఆశిస్తాను. జై ఆంధ్ర.

పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత వైవాహిక జీవితము వల్ల నేనాస్త్రీపురుష సంబంధమునైన సుప్తలోనములు ఎల్లవేళలయిడల 48 సంవత్సరముల అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కౌపాల్ (GOVT. REGD) గారిని సంప్రదించిన కొత్త యౌవనము మన పుష్టిని పొందగలరు. మీకెట్టి సంకోచము అవసరములేదు. ఔషధములతోపాటు విద్యుత్ యంత్రములతో గూడా చికిత్స జరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా గుర్తించబడును. సంప్రదింపు వేళలు ఉదయం గం॥ 9 నుండి రాత్రి 8 వరకు

పేటేంట్

ఫుల్లీప్ మెడికల్ హాల్

మోతిరంజాలా రోడ్

ఫోను: 62237

ఇష్ట తనఖాలు

10000 సెలకీ రూ 200 50 సెలలు

20000 సెలకీ రూ 400 50 సెలలు

2500 సెలకీ రూ 50 50 సెలలు

5000 సెలకీ రూ 100 50 సెలలు

1000 సెలకీ రూ 20 50 సెలలు

1500 సెలకీ రూ 30 50 సెలలు

750 సెలకీ రూ 30 25 సెలలు

1250 సెలకీ రూ 50 25 సెలలు

మార్గదర్శి

బిట్ ఫండ్ ప్రయివేట్ లిమిటెడ్

అబిడ్ సెంటర్, హైదరాబాదు.

ఫోన్: 46225

Kiron